గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 26-08-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-08-26 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-08-27 | 2022-08-28 | 2022-08-29 | 2022-08-30 | 2022-08-31 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 30.0 | 30.0 | 18.0 | 18.0 | 12.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 32.5 | 32.0 | 33.4 | 33.5 | 33.2 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 22.8 | 22.9 | 23.4 | 23.6 | 24.2 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 88 | 85 | 80 | 82 | 78 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 62 | 64 | 58 | 59 | 54 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 4.0 | 5.0 | 6.0 | 2.0 | 2.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 230 | 290 | 290 | 200 | 120 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 8 | 7 | 5 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 32-34 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 22-24 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం ప్రత్యామ్నాయ పంటలైన ఆముదం, అనుములు, అలసంద వంటి పంటలు విత్తుతున్న రైతులు విత్తిన వెంటనే పెండిమిథాలిన్ 1.3 లీ. ఎకరాకు 200 లీ. నీటికి చొప్పున మరియు సజ్జ, మేత జొన్న వంటి పంటలలో అట్రాజిన్ ఎకరాకు 800 గ్రా. 200 లీ. నీటికి చొ.న. కలిపి విత్తిన వెంటనే పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వేరుశనగలో పొగాకు లద్దె పురుగు మొదటి దశ లార్వాల నివారణకు ఎకరానికి వేప నూనె 1000 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వేరుశనగ పూత దశలో వుండి కలుపుతీత చేపట్టని రైతులు జిప్సం ఎకరాకు 200 కిలోలు చొ.న. మొక్క వరుసల మధ్య వేసుకొని అంతర కృషి చేపట్టాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరి నారు మడులు పోసుకున్న రైతులు నారు పీకే వారం రోజుల ముందు కార్బోఫ్యూరాన్ గుళికలు సెంటుకు 160 గ్రా. చొప్పున వెదజల్లుకోవాలి. నాట్లు చేపడుతున్న రైతులు ప్రధాన పొలంలో కాండం తొలుచుపురుగు ఆశించకుండా నారు చివర్లు త్రుంచి నాటుకోవాలి. సుడి దోమ ఆశించకుండా ప్రతి 2 మీటర్లకు 20 సెం.మీ. వదిలి నాటుకోవాలి. • ప్రస్తుతం వరిలో కాండం తొలుచు పురుగు నివారణగ కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. / లీటరు నీటికి చొప్పున కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి. |
| మైజ్ | • ప్రస్తుతం మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉన్నందున బాల్య దశలో ఉన్న మొక్కలపై వేప నూనె 5 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. • 30 రోజుల వయసులో ఉన్న మొక్కల్లో కత్తెర పురుగు నివారణగా లార్విన్ 1 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| చెరుకుగడ | • ప్రస్తుత వాతావరణం చెరకులో కాండం తొలుచు పురుగు, రసం పీల్చు పురుగులైన తెల్లదోమ మరియు పిండినల్లి ఆశించడానికి అనుకూలం. నివారణగా ఎండిన మరియు ముదిరిన ఆకులను తొలగించి మలాథయాన్ 2 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. |
| కంది | • ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కందిలో తగినంత తేమ వున్నప్పుడు మొక్కకు మొక్కకు మధ్య 30-45 సెం.మీ. ఉండేలా ఎక్కువగా వున్న మొక్కలను తీసివేయాలి. నేలలో వున్న తేమను బట్టి కలుపు తీసివేయాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | • ప్రస్తుత వాతావరణం టమోటలో వైరస్ తెగుళ్ళు ఆశించడానికి అనుకూలం. నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. |